ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20-01-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈరోజు పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతుంది.

2. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక దర్యాప్తు బ్రుందం విచారిస్తోంది.

3. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగం కోసం ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

4. సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు నేపథ్యంలో ఖమ్మంలో ఈరోజు ఐదు కమ్యూనిస్టు పార్టీల జాతీయ సెమినార్ జరగనుంది.

**<u>ప్రపంచ ఆర్థిక సదస్సు-సీఎం</u>**

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈరోజు పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతుంది. ఈ సదస్సు కోసం స్విట్జర్లాండ్ చేరుకున్న ముఖ్యమంత్రికి జ్యూరిక్ విమానాశ్రయంలో ప్రవాస భారతీయులు , రాయబార కార్యాలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉండగా , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అప్పటికే దావోస్ చేరుకున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో గూగుల్, సేల్స్ ఫోర్స్, యూనిలీవర్, నోవార్టిస్ వంటి ప్రపంచ ప్రముఖ కంపెనీల

సీఈఓలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఐటీ , కృత్రిమ మేథ , లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే అజెండాగా ఈ పర్యటన సాగనుంది.

(డెస్క్)

**<u>హరీశ్ రావు-ఫోన్ ట్యాపింగ్</u>**

అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ శాసనసభ్యులు హరీశ్ రావును హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక దర్యాప్తు బృందం-సిట్ విచారిస్తోంది. విచారణకు హరీశ్ వెంట ఆయన న్యాయవాదిని అధికారులు అనుమతించలేదు. అంతకుముందు, హరీశ్ రావు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే తనకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలు , సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై తాను గొంతు ఎత్తుతున్నందుకే ప్రభుత్వం తన పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చట్టంపై గౌరవంతో విచారణకు సహకరిస్తానని , ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు.

(సౌండ్ బైట్)

మరోవైపు సింగరేణిలో బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ హరీశ్ రావు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో కేంద్రానికి కూడా వాటా ఉన్నందున , అక్కడ జరుగుతున్న అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

(డెస్క్)

**<u>నల్లగొండ-కోమటి రెడ్డి</u>**

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని , వ్యవసాయ రంగం కోసం ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో నిన్న సాయంత్రం రైతులకు 8 కోట్ల

రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

(బైట్ ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి)

(పీటీసీ, నల్లగొండ)

**<u>సర్వ భాషా కవి సమ్మేళనం:</u>**

జాతీయ సమైక్యత , భాషా సామరస్యం , సృజనాత్మకతను ఇనుమడింప చేసేలా ఆకాశవాణి సర్వభాషా కవి సమ్మేళన కార్యక్రమాలను నిర్వహిస్తోందని ప్రముఖులు , వక్తలు ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఏటా నిర్వహించే జాతీయ సర్వ భాషా కవి సమ్మేళనం నిన్న రాత్రి హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ, ఆచార్య వెలుదండ నిత్యానంద రావు మాట్లాడుతూ ... బహు భాషలు , బహుళ సంస్కృతి విరాజిల్లే దేశంలో 1956 నుంచి ధర్మనిర్వహణగా ఆకాశవాణి బహుభాషా కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తోందని ప్రశంసించారు. 22 భారతీయ భాషల్లో ఎంపిక చేసిన ఉత్తమ , సమకాలీన కవితలను డీల్లీలో ఒకే వేదికపై ఆయా భాషల కవులు అలపించారు. ఆ కార్యక్రమంలో తెలుగు కవి నందిని సిద్ధారెడ్డి పాల్గొని తన "మెర్సీ వాల్" కవితను వినిపించారు. కాగా, ఆ 22 కవితల హిందీ అనువాదాలను అనువాద కవులు తెలుగులోకి అనువదించి నిన్న వినిపించారు. ఈ పూర్తి కార్యక్రమాన్ని జనవరి 25 రాత్రి దేశంలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలూ ప్రసారం చేస్తాయి.

(MSL)

**<u>సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు</u>**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు నేపథ్యంలో ఖమ్మంలో ఈరోజు మధ్యాహ్నం ఐదు కమ్యూనిస్టు పార్టీల జాతీయ సదస్సు జరగనుంది. నేటి భారతదేశం - వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అ నే అంశంపై జరగనున్న సదస్సుకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ , సీపీఐ (ఎంఎల్) లిబరేషన్

జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య , ఆర్ఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య,  ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ హాజరై ప్రసంగిస్తారు.

(PTC, KMM)

**<u>మేడారం ప్రసాదం-ఆర్టీసీ</u>**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఇంటి వద్దకే ప్రసాదం పంపిణీ చేసే సౌకర్యం కల్పించిందని ఉమ్మడి మహబూబ్ నగర్ ఆర్ఎం సంతోష్ కుమార్ చెప్పారు.

(సౌండ్ బైట్ ... మహబూబ్ నగర్ ఆర్ఎం సంతోష్ కుమార్)

(పీటీసీ, మహబూబ్ నగర్)

**<u>సిరిసిల్ల పవర్ లూమ్ -కేటీఆర్</u>**

ర్రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు , ఎమ్మెల్యే తారక రామారావు విమర్శించారు.  క్లస్టర్ ఏర్పాటుకు సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినప్పటికీ, పదేళ్లుగా ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న కారణమేమిటని ప్రశ్నిస్తూ కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ రాశారు.     తెలంగాణ నేతన్నల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే క్లస్టర్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**<u>డ్రైవింగ్-జూపల్లి</u>**

వాహనదారులు హెల్మెట్ ధరించడం  ,  సీటుబెల్ట్ వాడకం ,  ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ లో ఈ ఉదయం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

**కొత్తగూడెం-మున్సిపల్ ఎన్నికలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు.

(PTC-B. KGM)

**కార్మిక చట్టాలు- ఏఐటీయూసీ**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాల అమలును నిరసిస్తూ ఫిబ్రవరి 12న పది కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు వేడుకల్లో పాల్గొ ని ఆమె మాట్లాడుతూ ఈ చట్టాల వల్ల కార్మికులకు మేలు జరుగుతుందంటూ కేంద్ర ప్రభుత్వం అసత్యాలు చెబుతోందని ఆరోపించారు.

(పీటీసీ, ఖమ్మం)

**కరీంనగర-ఇసుక తవ్వకాలు**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మానేరు వాగులో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నియమించిన ఏడుగురు సభ్యుల కమిటీ విచారణ పూర్తి చేసింది. DGPS సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిటీ, కాంట్రాక్టర్ అనుమతించిన ప్రదేశంలోనే తవ్వకాలు జరిపారని , ఎక్కడా అక్రమ మైనింగ్ జరగలేదని స్పష్టం చేస్తూ కలెక్టర్‌కు నివేదిక సమర్పించింది.

(పీటీసీ, కరీంనగర్)

**గ్రేటర్ వరంగల్ కమిషనర్**

వరంగల్ స్మార్ట్ సిటీ పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ హన్మకొండ నగరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు , నగర పరిధిలో సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల పైన ఇంజనీరింగ్ అధికారులతో ఈ రోజు సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

(పీటీసీ, వరంగల్)

**<u>సిరిసిల్ల-కలెక్టర్</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. పలు మండలాలకు చెందిన రైతులు, ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు నిన్న రాత్రి కలెక్టరేట్ నుంచి తరలి వెళ్లే రైతుల బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

( పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**<u>ఆసిఫాబాద్-స్నాక్స్</u>**

ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. సింగరేణి సంస్థ అందించిన 5 లక్షల 91 వేల రూపాయల నిధులతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 2 వేల 700 మంది విద్యార్థులకు నెల రోజుల పాటు పోషకాహారం అందజేయనున్నట్లు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ ఆకాశవాణితో చెప్పారు.

(పీటీసీ, ఆసిఫాబాద్)